# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
## పరీక్షల విభాగం
సాయినగర్ రోడ్, బాచుపల్లి, మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా - 500 118.
email : coe@teluguuniversity.ac.in.

**ఆచార్య కె. హనుమంతరావు**
పరీక్షల నియంత్రణాధికారి

---

నం. పొశ్రీతెవి/పరీక్షలు/2025 తేదీ: 07.1.2025

ప్రిన్సిపాల్స్
ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలు/ పాఠశాలలు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్.

ఆర్యా/ అమ్మా,

విషయం : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం – పరీక్షల విభాగం – ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలు/ పాఠశాలల వార్షిక పరీక్షలు 2024 – రీవాల్యుయేషన్ కు దరఖాస్తులు ఆహ్వానించడం – గురించి.

* * *

2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలు/ పాఠశాలల్లో జులై 2024లో నిర్వహించిన సర్టిఫికెట్ మరియు డిప్లొమా కోర్సుల వార్షిక పరీక్షలకు సంబంధించిన ఫలితాలను విడుదల చేసి మార్కుల జాబితాలను కళాశాలలు, పాఠశాలలకు పంపడం జరిగింది. రీవాల్యుయేషన్ (సిద్ధాంతం పేపర్)కు సంబంధించిన ఫీజు వివరాలు కింద పొందుపరచడమైనది.

సిద్ధాంతం పరీక్షలు ఫెయిల్ అయినవారు మరియు తక్కువ మార్కులు వచ్చిన వారు మాత్రమే అర్హులు.

**రీవాల్యుయేషన్ ఫీజు వివరాలు (సిద్ధాంతం పేపర్లు మాత్రమే)**

సర్టిఫికెట్ కోర్సు : ఒక పేపర్ కు రూ. 1000/-

డిప్లొమా కోర్సు : ఒక పేపర్ కు రూ. 1000/-

ఫీజు డి.డి. రూపంలో రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారి పేరిట చెల్లించవలసి ఉంటుంది. తేది:8.1.2025 నుండి తేది:18.1.2025 లోపు తీసిన డి.డి.లు మాత్రమే అంగీకరించబడును.

దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు తమ మార్కుల జాబితా ఒరిజినల్ ప్రతిని విధిగా దరఖాస్తుతోపాటు సంబంధిత కళాశాలలు, పాఠశాలల ప్రిన్సిపాల్స్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది: 18.1.2025.

పై విషయాలను విద్యార్థులకు తెలియజేయవలసిందిగా దరఖాస్తులను ఒకేసారి పరీక్షల నియంత్రణాధికారి గారికి తేది: 21.1.2025 లోగా అందేవిధంగా సిఫారసు చేసి పంపవలసిందిగా ప్రిన్సిపాల్స్ ను కోరడమైనది. నిర్ణీత గడువు తరువాత వచ్చిన దరఖాస్తులను తిరస్కరించబడును.

పరీక్షల నియంత్రణాధికారి